# ఆత్మాభిమానం

• కొత్త వెంకట గోవిందరావు •

ఆఫీసుకు శెలవురోజు. స్నానంచేశాక వుతికిన బట్టలు వేసుకుని హాల్లోకి వచ్చాను కాఫీకోసం. ఇల్లంతా దీర్ఘంగా బావురుమంటూన్నది. గాలికి గాజుగ్లాసులో తొణికే వేడికాఫీ, బీరువాలనిండా మూలుగుతూన్న పుస్తకాలు నా ఎడారికి ఒక చిన్న అందాన్ని అతికించాయి. అంతకుమినహా యిహముందేమార్పు పరుగెత్తుక వస్తోందోకాని అప్పట్లో నా కదే జీవితకోణం. సుకోమలమైన వృక్షానికి పూలుకాసి గాలికివూగే కాలం దాటవచ్చిందనికూడా నీలిఛాయల్లో చూశాను. బ్రహ్మచారిగా—యిల్లంతా గంతులువేసే పనిపాటా, అదుపులో పెట్టడానికి ఆరాటపడే తోడునీడా లేని జీవితం కొన్నాళ్ళకైనా 'నిరాశాస్థాన' మని నాలో నేను పలుక్కున్నాను.

వెచ్చని కాఫీ చప్పరించి తాగుతున్నాను. వెంకటేశం తెర త్రోసుకునివచ్చి ఎదురుగ్గా నిలుచుని చేతులు చాచి అన్నాడు: "తమకోసం ఎవరో బయట వేచివున్నారు. మీతో ఏదో వుద్యోగంవిషయం మాట్లాడాలిట." వణికే అతని చేతుల్లోని విజిటింగుకార్డు తీసుకొని చూశాను. నాకు నిజంగా ఎందుకోగాని నవ్వొచ్చింది. ఆ మనిషి ఎవరోగాని పిలచిచూడక్కరలేదు. ఉద్యోగవిషయం ఎక్కడ ఎప్పుడు మాట్లాడాలో తెలియకుండావచ్చాడు అతను. చేతులు కట్టుకుని నిలుచున్న వెంకటేశంవంక తిరిగి, "ఉద్యోగం కావలిస్తే ఆఫీసుకువచ్చి దరఖాస్తుచేయమను. అవసరమైతే అక్కడే ఒకమారు నన్ను చూడమను..." అన్నాను. వెంకటేశం తలూపి వెళ్ళిపోయాడు. క్రితంరాత్రి వర్షపుబొట్లు ముత్యాల్లా అతుక్కున్న కిటికీఅద్దాల్లోంచి చూస్తున్నాను. ఎవరో ముసలతను వంకకర్ర పొడుచుకుంటూ మా తోటగేటునుంచి వెళ్తున్నాడు. ఇంకెవరో కాదు, అతను వుద్యోగంకొరకు నాదగ్గరకు వచ్చినతను. దాదాపు అరవై ఏళ్లుంటాయి. మెల్లిగా దూరాన్ని చీల్చుకుంటూ నిస్పృహను చాటుచేసుకొని దాటిపోతున్నాడు. నాకు చాలా జాలివేసింది, ఎందుచేతో హృదయం స్పందించింది. నే ననుకున్నట్లుగా అతనొక లాల్చీ, పైజమా తొడుక్కున్న యువకుడుకాదు. వెంటనే వెంకటేశాన్ని పిలిచి చెప్పాను.

ఆ ముసలతను గదిలోకి వచ్చి ఎదురుగ్గా నిలుచున్నాడు. కుర్చీచూపి కూర్చోమన్నాను. నా కన్నా ముందే చేతులు నలుపుకుంటూ, "మీ పనిలో వచ్చి బాధించాను క్షమించాలి..." అన్నాడు. అతని గొంతుకలో నమ్రత, హృదయంలో మార్దవం పొర్లిపొంగింది.

"అదేం ఫరవాలేదు. మీ పేరేమిటి ?..."

"నా పేరు...దాల్మియా బెనర్జీ !" అన్నాడు సాభిప్రాయంగా చూసి.

చివరిమారుగా గాజుగ్లాసులోని కాఫీ పీల్చుకొని అన్నాను, "ఇంత వయస్సులోనూ వుద్యోగాల వేట చేస్తున్నారు. వెనక ఎక్కడ చేసి మానుకున్నారు..."

దాల్మియా మెల్లిగా పెదిమలమీద నవ్వాను, "ఇదివరకు నే నెక్కడా అర్జీపెట్టి వుద్యోగానికి ప్రయత్నించలేదు. ఆస్తి అంతా కరిగించి చదువు చెప్పించిన యిద్దరు కొడుకులూ భూమిలో తల దాచుకున్నాకనే ఈ అవసరం పట్టింది. మూడేళ్ళ మనవడిని పోషించడానికి యీ వేటంతా !" దాల్మియా చెప్పిందంతా పూర్తయాక దీర్ఘంగా చూస్తున్న నా కళ్ళలోకి చూశాడు. ఛాతిమీద ఆనించిన తల ఎత్తి, "మీ చరిత్ర నన్ను చాలా కదిలించింది. శక్తివంచన లేకుండా సాయం చేస్తాను..." అన్నాను. దాల్మియా గోడకు ఆనించిన కర్ర తీసుకొని వెళ్ళిపోయే ప్రయత్నంలో లేచి "వందనాలు" అన్నాడు.

దాల్మియా ఆఫీసులో పెద్దగుమాస్తాగా చేరాక రవంత పనికూడా మరునాటికి మిగిలేది కాదు. అదివరకల్లా కొత్తగా కాలేజీనుంచి వచ్చిన యితర గుమస్తాలతో చాలా బాధపడ్డాను. ఒక్కరికీ యిండెంటు ఎలా పూర్తిచేయాలో, ఖర్చు

చేసిన డబ్బు ఖాతాలో ఎలా వ్రాయాలో తెలియదు. తప్పుచూసి సర్దుబాటుచేసుకోవాలంటే ముఖాలు మాడ్చుకుని కొట్టొచ్చినట్టుగా చెప్పేవారు. దాల్మియాలో మిగతా అందరిలో లేని సుగుణం నాకు కనిపించింది. ఉతికిన కోటు వేసుకొని, మడతలువేసిన తలగుడ్డ సరిచేసుకుంటూ వేళకు సరిగ్గా వచ్చేవాడు దాల్మియా. ఆఫీసు మేనేజరైనా నేను వేళతప్పినరోజు పనిలో మునిగి అతుకులకలంతో వ్రాసుకపోయే దాల్మియాను క్షమాపణ కోరుకోవాలనిపించేది నా మనసులో.

ఆ దినం నాకు పనిలేకపోయినా బద్ధకంవల్ల అట్టే కూచున్నాను ఆఫీసులో. గుమాస్తాలంతా వెళ్ళిపోయాక కూడా. దాల్మియా కాగితాలు సర్దుతుంటూ కూర్చున్నాడు తన గదిలో. మరో పావు గంటకు ఫైళ్ళు తిప్పుతూన్న నాదగ్గరకు వచ్చి నిలుచున్నాడు. కాగితాలనుంచి దృష్టిని మరల్చి, "మీ పని యింకా కాలేదూ గుమాస్తాలంతా వెళ్ళినా వున్నారు. మిగిలిన పనివుంటే రేపు చూచుకోవచ్చు..." అన్నాను. దాల్మియా ముడతలకోటు సర్దుకొని, 'పని ఐపోయినట్టేలెండి' అని కాస్సేపు నిలుచుని, 'సరే వెళ్తాను,' అన్నాడు. పెద్ద గుమస్తా కాస్త దూరం నడవక ముందే మళ్లీ పిలచి, "ఏదో అడగాలని వచ్చినట్టున్నారు. అదేమిటో నా చెవినివేసి వెళ్ళండి!' అన్నాను. దాల్మియా మనసులో నన్ను అడగాలనుకున్న విషయం ఏదో వురకలు వేస్తున్నదని వూహించాను. అతని కళ్ళే ఆ విషయాన్ని స్పష్టపరిచాయి.

నేను సౌంజ్ఞచేశాక ప్రక్కనున్న పేముకుర్చీలో కూచున్నాడు దాల్మియా. రెండు చేతులూ కణతలకు ఆనించి నావంక తిరిగాడు. 'అది... అదేమంత...అది పెద్ద పనిగాదు...' ఆ మాటలు అనడానికి ఎంతో బాధపడ్డాడు పెదగుమాస్తా. గొంతులోనుంచి మాట పెకిలిరావడంలేదు. అతని భావాన్ని గ్రహించి పళ్లసందున యిరికించుకున్న పెనిసిలు లాగి,

'అదేమిటో చెప్పండి దాల్మియా. పెద్దవారు ...నా దగ్గర మీరలా జంకుతారెందుకూ ?... చెప్పండి' అన్నాను. ఈమారు అతని ముఖం ముడతలలో బక్కచిక్కిన ఒక నవ్వుతెర వెలిసింది.

బాపూజీ సంస్మరణార్థం

'బాపూజీ భరతమాత'
రంగుల క్యాలండరు
'ఆనందవాణి' చందాదారులకు
బహూకరింపబడును.

బకాయిలతోసహా 'ఆనందవాణి'
చందాను 31-3-1948 తేదీలోగా
చెల్లించాలి.

'ఆనందవాణి' ప్రకటన

'ఒక రూపాయి యివ్వాలి !'

ఒక రూపాయి !...నాకు చాలా ఆశ్చర్యం వేసింది. దాల్మియాసాబ్ నోరు తెరచి ఒక రూపాయి బదులు అడిగాడు. నాకు చాలా వింతగా కనుపించింది ఆ విషయం. పాపం నెల జీతం నిండుకుందికామోను...ఏదీ తెలియక ఆలోచనలో పడ్డాను. దాల్మియా ఒక చిన్న పొడిదగ్గు దగ్గి అన్నాడు:

'అది అడగడానికూడా నోరు రావడంలేదు ...మీకు గుర్తుందా? వుద్యోగంలో చేరిన రెండో నెలలో ఎందుకోగాని, క్లబ్బుజవాను వస్తే నా దగ్గర రూపాయి బదులుతీసుకున్నారు.' అతను అన్నది విని జాగ్రత్తతో ఆలోచించాను. తుప్పు పట్టిన ఒక పద్దు చివరకు గుర్తువచ్చింది. నిజంగా దాల్మియాదగ్గర రూపాయి తీసుకున్నాను. దాల్మియా నా ఆలోచనంతా తెలుసుకొని, 'గుర్తు వచ్చిందా ?...నేను మరచిపోయాను. ఎందుకో నిన్న గుర్తువచ్చింది. నా పత్రికలో లెక్కలేని రూపాయి బాకీకూడా వదలలేను...ఒక్క రూపాయే !...' అన్నాడు.

---

* ఆనందవాణి

దాల్మియాకి పిలిచి చాలా జాలివేసింది. రెండు చందలతోటాన్ని తీస్తూ రూపాయి జారవిడిచిపోయినా, కొందరు రూపాయల పెదగుమాస్తా, అతనికి ఎంత బాధ కలిగిందో? ముసలితనంలోనూ సంసార బాధ నెత్తిన వుంచుకున్నాడు.

'మా విషయాలు నాదగ్గర దాచుకుంటారేం? ... నేనేమంత గర్విష్టిని గనుక. మీకెంత కావాలో తీసుకువెళ్ళండి. జీతం వచ్చాక నే యివ్వొచ్చు' అన్నాను దాల్మియాలో మార్పేమీ లేదు గనుక సరిగదా — ఆత్మాభిమానంతో కాలిపోయినట్టు నావంక చూశాడు

'మీరిచ్చిన అవకాశాన్ని వినియోగించుకోనందుకు క్షమించండి. నాకే అడగలేదు. అప్పు తీసుకున్నా ఆకలితో ఉన్న దినాలు దొరికేస్తాను ... నా అంతదాకా రాలేదు భగవంతుడు. నా కోరాన్ని చిలికి పలచన చేస్తూ చెప్పున్నాడు ... బదులు తీసుకున్న రూపాయి యివ్వండి!' దాల్మియా మాటలకు నాకే సిగ్గువేసింది. అతని ఆదర్శాలు నిజంగా ఎంతో పవిత్రంగా కనుపించాయి నాకు. వాడిపోయిన అతని ముఖంతో పాటు పెద్దగుమాస్తా ఆత్మాభిమానం ఎండిపోలేదు. గాలివానలలోంచి, గాయాలతో బయటపడికూడా దాల్మియా న్యాయాన్ని పునాదిగా నిలుపుకొని ధర్మాన్ని కట్టుకున్నాడు. మరుసటి నెలలో అతను మేనేజరు ఆరోగ్య సూచనలు రికార్డు చేస్తూ నేవుండి.

జేబులోని రూపాయినోటు తీసి పావరంగా నిలబడి దాల్మియా ... చేతిలో వుంచాను. ఘట్టిగా పెదవుల్ని నొక్కుకుని, ముఖంమీద స్వేద బిందువులు చిరుగులకంపుతో ఉండుకున్నాడు దాల్మియా. వంకరటింకర ఆధారంగా ఆఫీసు గేటు, దాటి యిసుకపర్రలోంచి నడచిపోతున్నాడు

గాలికి వూగుతూ దూరమౌతున్న పెద్దగుమాస్తా చిరుగులకంపు చూస్తూ కూర్చుండిపోయాను! —(ఇంగ్లీషునుండి)


